Machilipatnam
vani sweets
వాణి స్వీట్స్
మచిలీపట్నం
నాణ్యత... నమ్మకంలో... నెంబర్ 1
నోరూరించే స్వీట్స్... వినాయక చవితి... దసరా... దీపావళి... సంక్రాంతి...
క్రిస్మస్... ఇలా అన్ని పండుగలకు స్పెషల్ స్వీట్స్... ఫ్రెష్‌గా లభించును

బందరు లడ్డు... హల్వా...
ఎన్నెన్నో రకాల స్వీట్స్‌కు ఫేమస్
ఫోర్ట్‌రోడ్ | బలరామునిపేట, మచిలీపట్నం.

# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 211

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

శనివారం 30 డిసెంబరు 2023

## మనిషి తలరాతను మార్చే శక్తి కేవలం విద్యకి మాత్రమే ఉంది: సీఎం జగన్

● దత్తపుత్రుడు ఓ త్యాగాల తాగ్యరాజు.. చంద్రబాబు కోసమే పవన్ జీవితం







**భీమవరం,కలంకౌంటర్ :** “మన రాష్ట్రంలో పిల్లలు గొప్పగా చదవాలని విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాము” అని సీఎం జగన్ పేర్కొన్నారు. జగనన్న విద్యాదీవెన పథకం కింద పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో భాగంగా 2023%--%24 విద్యా సంవత్సరంలో జూలై%--%సెప్టెంబర్ త్రైమాసికానికి సంబంధించి అర్హులైన 8,09,039 మంది విద్యార్థులకు రూ.584 కోట్ల నిధులను పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో సీఎం జగన్ బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. ప్రతి ఏడాది కూడా క్రమం తప్పకుండా ప్రతి మూడు నెలలకు ఒకసారి పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నామని సీఎం చెప్పారు. నేడు 8.09 లక్షల మంది పిల్లలకు మంచి చేస్తూ జులై, ఆగస్టు, సెప్టెంబర్‌కు సంబంధించిన అక్షరాల రూ.583 కోట్లు నేరుగా జమ చేస్తున్నామని, ఫైనల్ ఇయ-ర్ విద్యార్థులకు ఏమాత్రం ఇబ్బందులు కలుగకూడదన్న ఉద్దేశంతో దాదాపుగా 2 లక్షల మంది విద్యార్థులకు చివరి ఇన్‌స్టాల్‌మెంట్ కూడా జమ చేశామని సీఎం తెలిపారు. ఈ నాలుగున్నరేళ్లలో ఈ ఒక్క పథకానికే 27.61 లక్షల మంది పిల్లలకు వారి పూర్తి ఫీజులు తల్లిదండ్రుల తరఫున మంచి మేనమామగా అక్షరాల రూ.11,900 కోట్లు ఇచ్చామని సీఎం సంతోషం వ్యక్తం చేశారు. జగనన్న వసతి దీవెన పథకం ద్వారా ఈ నాలుగున్నరేళ్లలో పిల్లల బోర్డింగ్, లాడ్జింగ్ ఖర్చుల పేరుతో డబ్బులు ఇస్తూ అండగా నిలిచామని, దీని కోసం మరో రూ.4,275 కోట్లు ఇచ్చామని, ఈ రెండు పథకాలకు రూ.16176 కోట్లు ఖర్చు చేశామని గర్వంగా చెప్పారు. పేదవాళ్ల బతుకులు మారాలని, గొప్ప డిగ్రీలతో బయటకు రావాలని, డాక్టర్లు, ఇంజనీర్లు కావాలని సీఎం ఆకాంక్షించారు. వీరు గొప్ప చదువులు చదివితే ఆ కుటుంబాల తల రాతలు మారుతాయని సీఎం పేర్కొన్నారు. మన ప్రభుత్వం రాకముందు గత ప్రభుత్వం ఫీజులు రూ.1700 కోట్లు బకాయి పెట్టాయని, మీ కోసం మన ప్రభుత్వమే చెల్లించిందని సీఎం చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో రూ.12 వేల కోట్లు కూడా సరిగ్గా ఖర్చు చేయలేదని, ఈ రోజు రూ.18500 కోట్లు ఖర్చు చేశామని , తేడా గమనించాలని సీఎం కోరారు.

**తలరాతను మార్చే శక్తి కేవలం విద్యకి మాత్రమే ఉంది..** చదువు అన్నది ఒక తలరాతలు మార్చే ఆస్తి అని మనిషి తలరాతలు కాని, ఒక కుటుంబం పేదరికం నుంచి బయటకు రావాలంటే, దేశం భవిష్యత్ అన్నీ కూడా

- 7లో







## కాళేశ్వరం ప్రాజెక్టు పరిశీలిస్తున్న తెలంగాణ రాష్ట్ర మంత్రులు

-జయశంకర్ భూపాలపల్లి,కలంకౌంటర్ :

## ప్రథమ వర్ధంతి



జననం : 16-12-1935

మరణం : 13-12-2022

### కీ॥శే॥ చుండూరు నాగేశ్వరరావు గారు

దుగ్గిరాల

ప్రేమ, ఆప్యాయత, అనురాగాలను పంచి, మంచికి మారుపేరుగా నిలిచి, అందరి హృదయాలలో చెరగని ముద్ర వేసి, మీరు మా నుండి దూరమైనా మా అందరి హృదయాలలో ఉంటారు. మీ ఆకస్మిక మరణం తీరని లోటు, పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, భగవంతుడని ప్రార్థిస్తూ...

**కుమారులు :**

చుండూరు ప్రభాకరరావు - నాగమణి

మనుమలు : రాఘవ బ్రహ్మ, శ్రీనాగ్ - అపర్ణ

పృథ్వీ సాయినాగ్

చుండూరు ఉమామహేశ్వరరావు - వెంకట అనంత లక్ష్మి

మనుమరాళ్ళు : దేవి వాసవి, నీరజ

**కుమార్తెలు :**

వేముల భవాని - పాండురంగారావు

మనుమలు : ధరణి వెంకట కృష్ణ చంద్ర, నిశాంత్

ఆలపాటి విజయలక్ష్మి - వెంకట రమణ

మనుమడు : నాగదశవంత్, మనుమరాలు : ధనశ్రీ

బైసాని వరలక్ష్మి - ధనుంజయ్ రావు

మనుమడు : సాయి హర్ష



సీఎం నివాసంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను కలిసిన కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ

–తాడేపల్లి,కలంకౌంటర్ :

# పైడమ్మతల్లి సంబరాల ఏర్పాట్లు భేష్





**పెడన (కృష్ణా జిల్లా),కలంకౌంటర్ :** పెడన పట్టణము లో పైడమ్మ తల్లి సంభరాలు 4 వ రోజూ శుక్రవారం చాలా ఘనంగా జరిగాయి .మచిలీపట్నం బార్ అసిసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ ..15 వార్డ్ మాజీ కౌన్సిలర్ ఆలయాని సందర్శించి అమ్మవారికి వస్త్రాలు, పూలమాలలు పసుపుకుంకుమ అందించారు .దేవాలయ ఇ.ఓ తిక్కిశెట్టి రామోహనరావు , దక్షిణ తెలుగుపాలెం కౌన్సిలర్ సిరివెళ్ల జయేష్ లంకిశెట్టి దంపతులకు ఆలయసిబ్బందిచెఅశీర్వచనం అందచేశారు ..ఈ సందర్భంగా లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ మచిలీపట్నం తోట వారి ఆడపడుచుగా పెడన లో వెలిసిన పైడమ్మ తల్లి సంభారాలకోసం వస్తున్న భక్తులకు దేవాదాయ శాఖ వారు మంచి ఏర్పాట్లూ చేశారని అన్నారు . పోలీస్ , మున్సిపల్ సిబ్బంది , వైద్య విధ్యుత్ శాఖ చక్కటి ఏర్పాట్లు చేశారని అన్నారు ..భక్తులకు రాత్రివేళ వివిధ వినోదా కార్యక్రమాలూ కూడా ఏర్పాటు చేశారు . లంకిశెట్టి దంపతులు అన్నదానానికి ఆర్థిక సహాయం అందచేశారు ..ఏ సంబరాలలో 7,9 వ రోజు ప్రత్యేక ఆకర్షణా అని ఈ ఒ రామోహన్రావు తెలిపారు ..

# శ్రీరామ జన్మభూమి భవ్య మందిర ప్రతిష్ట సందర్భంగా 25 వేల అక్షింతల ప్యాకెట్లు సిద్ధం చేస్తున్న భక్తజనులు





**కారంపూడి (పల్నాడు జిల్లా),కలంకౌంటర్ :** కారంపూడి పట్టణం నందు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో అయోధ్య నుండి వచ్చిన కలశము లో అక్షంతలు విశ్వహిందూ పరిషత్ వారికి అందజేశారు. మండలం మొత్తం అక్షంతలు పంచుటకు వాసవి మహిళా సంఘం మరియు విశ్వహిందూ పరిషత్ సభ్యులందరూ కలిసి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో 25వేల అక్షింతల ప్యాకెట్లు తయారు చేసి సిద్ధంగా ఉంచారు.శ్రీరాముని భవ్య మందిరం ప్రతిష్ట గురించి తెలియజేయుటకు మంగళవారం శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం నుండి మహిళా భక్తులచే దాండియా మరియు కోలాటములు మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా కారంపూడి గ్రామ పురవీధుల గుండా స్వామి వారి చిత్రపటాన్ని శోభాయాత్రగా నిర్వహించి శోభాయాత్ర కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు చిట్టిప్రోలు నరసింహారావు సభ్యులు కజంఆంజనేయులు, భవిరిశెట్టి రామారావు, మద్దు హనుమంతరావు, శెట్టి హనుమంతరావు, కొత్త నరసింహారావు, వెచ్చ వాసు, గుండా సుబ్బారావు, గణితీ అమరయ్య, కొత్త బ్రహ్మేశ్వరావు, కటకం రంగయ్య వాసవి మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# విజయవాడ డివిజన్ మీదుగా మాల్దా టౌన్ - బెంగళూరు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ ని జెండా ఊపి ప్రారంభం చేయనున్న ప్రధాన మంత్రి

● నూతన అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌కు దక్షిణ మధ్య రైల్వేలోని పదకొండు స్టేషన్లలో స్టాపే అందించబడిందిబి



**విజయవాడ, కలంకౌంటర్ :** భారత ప్రధాని నరేంద్ర మోదీ డిసెంబర్ 30 న అయోధ్య నుండి రిమోట్ వీడియో లింక్ ద్వారా దక్షిణ మధ్య రైల్వేలోని విజయవాడ డివిజన్ మీదుగా మాల్దా టౌన్ - శ్రీ ఎం. విశ్వేశ్వరయ్య టెర్మినస్ ( బెంగళూరు) అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్ ప్రారంభోత్సవ రైలును జెండా ఊపి ప్రారంభం చేయనున్నారు. అయోధ్యలో జరిగే కార్యక్రమంలో ప్రధాని దేశంలోని సూపర్‌ఫాస్ట్ ప్యాసింజర్ రైళ్లలో కొత్త కేటగిరీ–అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్–ని జెండా ఊపి ప్రారంభం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మరియు రైల్వే అధికారులు కూడా పాల్గొంటారు. అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్ ప్రవేశం దేశంలో రైలు ప్రయాణాన్ని ఆధునీకరించడంలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. వినూత్నమైన పుష్–పుల్ విధానం ప్రయాణీకులకు వేగం, సామర్థ్యం, సౌకర్యం, స్థోమత యొక్క ప్రత్యేక సమ్మేళనాన్ని అందిస్తుంది. మొదటి ప్రయత్నంలో రెండు కొత్త రైళ్లు ప్రవేశపెట్టబడుతున్నాయిబీ అయోధ్య ధామ్ జం. – దర్భంగా %ఆ% మాల్దా టౌన్–బెంగళూరు. ఇవి రద్దీగా ఉండే మార్గాల్లో ప్రయాణించే ప్రయాణికులకు నిరంతరాయ మరియు ఆనందించే ప్రయాణాన్ని అందిస్తాయి. నూతన అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుండా వెళుతుంది మరియు దక్షిణ మధ్య రైల్వేలోని విజయవాడ డివిజన్ మీదుగా పదకొండు స్టేషన్లలో స్టాప్ అందించబడింది. ఇందులో తుని , సామర్లకోట , రాజమండ్రి, ఏలూరు , విజయవాడ, తెనాలి , చీరాల , ఒంగోలు , నెల్లూరు, గూడూరు మరియు రేణిగుంట మొదలైన రైల్వే స్టేషన్లు ఉన్నాయి. ఈ రైలు విభాగంలోని ప్రయాణీకులకు వేగవంతమైన, అనుకూలమైన, సు–రక్షితమైన మరియు అత్యంత సౌకర్యవంతమైన ప్రయాణ ఎంపికను అందిస్తుంది. రైలు ప్రయాణికులకు అందమైన మరియు ఆకర్షణీయ–ంమైన డిజైన్ సీట్లు, మెరుగైన లగేజీ ర్యాక్, తగిన మొబైల్ హోల్డర్‌తో మొబైల్ ఛార్జింగ్ పాయింట్, ఎల్.ఇ.డి లైట్లు, సీ.సీ.టి.వీ, పబ్లిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ వంటి మెరుగైన సౌకర్యాలను ఈ రైలు అందిస్తుంది. అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్ అనేది నాన్–ఎసి స్లీపర్ కమ్ అన్‌రిజర్వ్‌డ్ క్లాస్ సర్వీస్. ఇది తక్కువ ఖర్చుతో మరియు ఎక్కువ దూరాలకు సేవలందించేలా రూపొందించ బడింది. మాల్దా టౌన్ – బెంగళూరు ఎక్స్‌ప్రెస్ సరసమైన ఖర్చుతో మెరుగైన మరియు సౌకర్యవంతమైన ప్రయాణ ఎంపికలను అందించడం ద్వారా ఈ ప్రాంతంలో పర్యాటకాన్ని పెంచుతుంది.

# శాశ్వత పరిష్కారం చేయండి

● బి సి సంక్షేమ సంఘం వినతి



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న 18 స్మశానాలలో దహన, ఖనన సంస్కరాలకి తుమ్మ చెట్ల వల్ల ఆటంకాలు ఏర్పడుతున్నాయని వాటి శాశ్వత నివారణకు చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ కు, వై.సి.పి రీజినల్ కోఆర్డినేటర్ – యూత్ ప్రెసిడెంట్ పేర్ని కిట్టు సమక్షంలో కృష్ణా జిల్లా బీ.సీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శేకుబోయిన సుబ్రమణ్యం శుక్రవారం ఆమె స్వగృహంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నగరంలో ఉన్న స్మశానాలలో తుమ్మ చెట్లు గుబురుగా మొలుస్తుండడంతో దహన, ఖనన సంస్కారాలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. వీటి నివారణకు శాశ్వత చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అంతేకాకుండా డ్రైనేజీలు నిర్మాణం పూర్తి కాకపోవడంతో స్మశానాల్లోకి మురికి నీరు విడుదల అవుతుండడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు.అలాగే బందరు మండలంలో ఉన్న సుమారు 42 గ్రామాల ప్రజలు రోజు తమ పనుల నిమిత్తం కోనేరు సెంటర్ కి రావడం జరుగుతుందని తెలిపారు. వారికి పబ్లిక్ టాయిలెట్స్ అందుబాటులో లేకపోవడంతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారన్నారు.కాబట్టి కోనేరు సెంటర్లో నిర్మాణం పూర్తయిన మరుగుదొడ్లను వెంటనే అందుబాటులోకి తేవడం మొదలగు సమస్యలపై తక్షణ చర్యల కోసం వినతి పత్రాన్ని మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ, పేర్ని కిట్టులకు సమర్పించగా వారు సానుకూలంగా స్పందించారని సుబ్రమణ్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ రవి,నిక్కు రాధాకృష్ణ, జన్ను గోవిందు, ఆరెపు సురేష్, తరకటూరు సీతారాముడు, ముదాల వెంకటేశ్వరరావు, చేబోయిన కోటేశ్వరరావు, ఎం. పవన్ తదితర బీ.సీ నాయకులు పాల్గొన్నారు.

# బంటుమిల్లి లో ప్రారంభమైన ఈవీఎంల డెమో కార్యక్రమాలు



**బంటుమిల్లి,కలంకౌంటర్ :** బంటుమిల్లి మండలంలో ఆయా గ్రామాలలో గల పోలింగ్ బూత్లలో ఈవీఎంల డెమో సెక్షన్ ఈవీఎంల పనితీరుపై ఓటర్లకు అవగాహన కార్యక్రమం శుక్రవారం నుండి ప్రారంభమైందనీ బంటుమిల్లి తాసిల్దార్ సత్యనారాయణ తెలిపారు. బంటుమిల్లి మండలంలో ఈవీఎంల డెమో సెక్షన్కు డెమో టీం ఇన్చార్జిగా శివప్రసాద్, అసిస్టెంట్ మణికంఠ మరియు టీం సభ్యులతో కూడిన టీము శుక్రవారం నుండి అనగా ఈనెల 28 29 30 తేదీలు జనవరి రెండో తేదీ లలో బంటుమిల్లి మండలంలోని అన్ని పోలింగ్ బూత్ లలో ఓటర్లకు ఈ వి.యం ల పనితీరుపై డెమో సెక్షన్ ఈ టీం నిర్వహిస్తున్నట్లు డెమో టీం ఇంచార్జ్ శివప్రసాద్ తెలిపారు. కార్యక్రమం లో భాగంగా ఈరోజు బంటుమిల్లి మండలంలోని బంటుమిల్లి 1, బంటుమిల్లి 2, నాగేశ్వరరావుపేట, పెందూరు సచివాలయాల పరిధిలో గల పోలింగ్ బూత్లలో ఏవీఎంల డెమో కార్యక్రమం నిర్వహించారు. ములపర్రు గ్రామంలోని ఎలిమెంటరీ పాఠశాలలో గల పోలింగ్ బూత్ నెంబర్ 143 ,144 లోను అలాగే రామన్నమూడి ఎలిమెంటరీ స్కూల్ లోని పోలింగ్ బూత్ నెంబర్ 145 లలో డెమో టీము సందర్శించి అక్కడ ఉన్న గ్రామస్తులకు, ఓటర్లకు ఈవీఎంలను ప్రదర్శించి వీటి పనితీరుపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఓటు వేసిన వ్యక్తి ఎవరికి వేసింది ఆ ప్రక్కన ఉన్న బాక్సులోఆ వ్యక్తి కే కనపడే విధంగా చూపించారు. ములపర్రు పంచాయతీలో జరిగిన ఈ డెమో సెక్షన్లో డెమో టిముతో పాటుగా మండల వైస్ ఎంపీపీ ఒడిమి చిన్నారి బాబు, బొడ్డు నాగరాజు, గౌరిశెట్టి కొండలరావు, గౌరిశెట్టి నాగేశ్వరరావు ,ఎలవర్తి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు

# పరామర్శ... భరోసా ఇచ్చిన మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు





**కొవ్వూరు,కలంకౌంటర్ :** కొవ్వూరు మండలం అరికిరేవుల గ్రామంలో ఆర్యవైశ్య సంఘం సభ్యుల పై దాడి జరగడంతో భాదితుల్ని పరామర్శించి అండగా ఉంటామని భరోసా కల్పించిన ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చిన్ని రామ సత్యనారాయణ. ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. అనంతరం పోలీస్ స్టేషన్ కు వెళ్లి అధికారులతో చర్చించి కేసు నమోదు చేయించారు. ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వెలగా శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు

# ఆదివారం పోతురాజు స్వామి గుడి వద్ద నెల పొంగళ్ళు..



**కందుకూరు,కలంకౌంటర్ :** పట్టణంలోని పోతురాజు స్వామి వారి గుడి వద్ద నెల పొంగళ్ళు కార్యక్రమం జరుగుతుందని గ్రామ దేవతల వారసత్వ ధర్మకర్త దివి లింగయ్య నాయుడు తెలిపారు. తేది 31-11-2023 ఆదివారం ఉదయం పది గంటలకు మం–త్రరాశి పాలెం ఆచార దేవర ఇంటి వద్ద మొదలై పోతురాజు స్వామి గుడి వద్ద పొంగళ్ళు చెల్లించెదరని చెప్పారు. అనంతరం ఆచారవంతులకు ధీను బండారు కార్యక్రమం నిర్వహించెదరని అన్నారు. ఇటీవల నాగవాస శిలల పునఃప్రతిష్ఠా జరిగి నందున నెల పొంగళ్ళు కార్యక్రమం చేపట్టినట్టు వివరించారు. కావున పోతురాజు స్వామి వారి ఆచారవంతులు, భక్తులు పాల్గొన వలసినదిగా కోరారు.

**దాతల సాయం మరువలేనిది..** ఈ సందర్భంగా పోతురాజు స్వామి గుడి వద్ద అభివృద్ధికి సహాయ సహకారం అందిస్తున్న అముదాల పల్లి ఆదినారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ మేడికొండ శివకుమారి ఇరువురికి దివి లింగయ్య నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. గుడి వద్ద గ్రానైట్, స్టీల్ రైలింగ్, మరియు బోరు, పార్కింగ్ టైల్స్ ఏర్పాటుకు సహకారం అందించారని వారిని అభినందించారు. నూతనంగా ఏర్పాటు చేసిన నీటి బోరును ప్రారంభించారు. కార్యక్రమంలో మాదాల మాల్యాద్రి, పల్నాటి చెన్నయ్య, మంగపాటి కృష్టయ్య, గుర్రం మల్లిఖార్జున, ఆదినారాయణ, గోవర్ధన్, పంది మాల్యాద్రి, గుబ్బరబోయిన రామరాజు, రంగయ్య లు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కె వీరారెడ్డి



**కందుకూరు,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కుర్ర వీరారెడ్డి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు శుక్రవారం నగరంలోని మల్లయ్య లింగం భవనంలో జరిగిన రైతు సంఘం సమావేశంలో వీరారెడ్డిని జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేశారు కందుకూరు ప్రాంత కమ్యూనిస్టు ఉద్యమ ప్రారంభకులు సిపిఐ కి పునాదివేసిన దివంగత ఉద్యమ నేత సవడారెడ్డి కుమారుడు కావటం విశేషం అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఉద్యమం ద్వారా కమ్యూనిస్టు పార్టీలోకి వచ్చారా అనంతరం అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శిగా కందుకూరు సిపిఐ ఏరియా కార్యదర్శిగా కొండేపి సిపిఐ ఏరియా కార్యదర్శిగా నిరంతరం ప్రజల కోసం పేదల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించారు వారి సమస్యల పరిష్కారం కోసం ఎన్నో పోరాటాలు ఆయన చేశారు జిల్లా రైతు సంఘంగా ఎంపికైన వీరారెడ్డికి సిపిఐ నాయకులు కార్యకర్తలు రైతులు అభినందనలు తెలిపారు రానున్న కాలంలో జిల్లా రైతు సమస్యల పరిష్కారంలో వీరారెడ్డి తనదైన ముద్ర వేస్తారని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# జిల్లా కోఆపరేటివ్ అధికారి వి.వి.ఫణి కుమార్,



**గుడివాడ,కలంకౌంటర్ :** గుడివాడ డివిజనల్ కోఆపరేటివ్ అధికారిగా అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు బాధ్యతలు నిర్వహించిన విజయలక్ష్మిను ఉదయం అధికారులు సస్పెండ్ చేయడంతో, ఫణి కుమార్ నేటి సాయంత్రం బాధ్యతలు చేపట్టారు.

# పంచాయతీ అభివృద్ధి ప్రణాళికను నిబంధనలకు లోబడి పక్కాగా తయారుచేయాలి - డిపిఓ నారాయణరెడ్డి



**ఒంగోలు,కలంకౌంటర్ :** పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ వారు ప్రజా ప్రణాళికా ఉద్యమం 2023, 2024–25 ఆర్థిక సం. నకు పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలను తయారు చేయుట కొరకు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా పంచాయతీ అధికారి జి వి నారాయణ రెడ్డి తదుపరి ఆయన మండల స్థాయి అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికను నిబంధనలకు లోబడి పక్కాగా తయారుచేయాలి అని అన్నారు.. ప్రణాళికలో సూచించని పనులకు నిధులు కేటాయింపబడవు, కావున ప్రతి ఒక్కరూ ఫంక్షనల్ కమిటీలను ఏర్పాటు చేసి పద్ధతి ప్రకారం ప్రణాళికలను తయారు చేయాలి అని ఆదేశించారు.

# న్యూ ఇయర్ వేడుకలకు. పోలీస్ నిబంధనలు కచ్చితంగా పాటించాల్సిందే..సి ఐ పాండురంగారావు



కొండపి,**కలంకౌంటర్ :** న్యూ ఇయర్ వేడుకలకు. పోలీస్ నిబంధనలు కచ్చితంగా పాటించాల్సిందే.. పోలీస్ నిబంధన ఉల్లంఘిస్తే. కఠిన చర్యలు తీసుకుంటామని కొండపి సీఐ . పాండురంగారావు హెచ్చరించారు.. న్యూ ఇయర్ వేడుకల్లో. డిసెంబర్ 31 నుంచి. జనవరి ఒకటో తేదీ సాయంత్రం వరకు. నలుగురు కంటే. ఎక్కువమంది. రోడ్డుపై ఉండకూడదు. ఎక్కడపడితే అక్కడ. విందులు ఏర్పాటు చేయకూడదు. డీజేలు సౌండ్ పొల్యూషన్ చేయకూడదు. రికార్డింగ్ డ్యాన్సులు. నిషేధం. డిసెంబర్ 31వ తేదీ రాత్రి. 9 గంటల తర్వాత. యువత మోటార్ బైకుల పై తిరగరాదు. మద్యం సేవించి వాహనాలు నడిపితే. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని. రాత్రిపూట పోలీస్ నిగా ఏర్పాటు చేశామని.. సిఐ పాండురంగారావు తెలిపారు

# జగన్ లాంటి పాలకులు రాజకీయాలకు అనర్హులు

## ● ల్యాండ్ టైటిల్ చట్టం తెచ్చింది భూములు దోచేందుకే చంద్రబాబు




**శాంతిపురం (కుప్పం),కలంకౌంటర్ :** జగన్ లాంటి పాలకుడు రాజకీయాలకు అనర్హుడని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు దుయ్యబట్టారు. రాష్ట్రాన్ని లూటీ చేయడానికి జగన్ అధికారంలోకి వచ్చాడని, ప్రజలకు సేవ చేయడానికి కాదని అన్నారు. ల్యాండ్ టైటిల్ చట్టం తెచ్చింది భూములు దోచేందుకేనని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చేది గోరంత..పబ్లిసిటీ మాత్రం కొండంత అని అన్నారు. కుప్పం పర్యటనలో భాగంగా రెండో రోజు శాంతిపురం ఎన్టీఆర్ సర్కిల్ లో చంద్రబాబు నాయుడు శుక్రవారం ప్రసంగించారు.“శాంతిపురం నాకు కొత్త కాదు ఎప్పుడూ వస్తూనే ఉంటాను. కానీ మీలో ఈ సారి ప్రత్యేకమైన అభిమానం కనబడుతోంది. మిమ్మల్ని చూస్తుంటే నాకు చాలా ధైర్యంగా ఉంది. నిన్న, నేడు మీ ఉత్సాహం చూశాక మన కుప్పంలో టీడీపీకి లక్ష ఓట్ల మెజార్టీ కష్టం కాదనిపిస్తోంది. ఎప్పుడు ఎన్నికలు జరిగినా టీడీపీ జండా రెపరెపలాడే నియోజకవర్గాలు రెండున్నాయి...ఒకటి కుప్పం..రెండోది హిందూపురం. హిందూపురం ఎన్టీఆర్ ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గం..రెండోది మీ అభిమానంతో నేను చెలిచే కుప్పం నియోజకవర్గం. 7 సార్లు నన్ను గెలిపించారు.. అంతక ముందు కుప్పంలో 2 సార్లు టీడీపీని గెలిపించారు. నేను ఇక్కడ కులం, మతం, చూడకుండా మీ పెద్దకొడుగుగా ఉండాలని పని చేశాను. ఈ నియోజకవర్గంలో ఎవరికీ దక్కని అభిమానం నాకు దక్కింది. నేను నామినేషన్ వేయడానికి కూడా రావద్దని చెప్పి గెలిపించిన ఏకైక నియోజకవర్గం కుప్పం. మేము గెలిపించుకుంటా. మీరు మళ్లీ సీఎంగా రావాలని కోరుతున్నారు. తెలుగుజాతికి కుప్పం ఒక ప్రయోగశాల.

**నాస్ఫూర్తి ప్రదాతలు మీరే :** రాష్ట్రంలో ఏ పని చేయాలన్నా ఆ స్ఫూర్తి నిచ్చే ప్రజానికం ఉంది కుప్పం..నాస్ఫూర్తి ప్రదాతలు మీరే. 25 ఏళ్ల క్రితం ఇజ్రాయిల్ టెక్నాలజీ తీసుకొచ్చాం. మన నియోజకరవర్గానికి మంచి వాతవారణం దేవుడు ఇచ్చారు. బంగారం పండించే రైతులు ఉన్నారు..మంచి భూములు ఉన్నాయి. చేయూత నిస్తే ఏమైనా చేయగలుగుతారని మొదటి ప్రాజెక్టుగా ఇజ్రాయిల్ టెక్నాలజీని ఇక్కడికే తీసుకొచ్చాను. కానీ తర్వాత వచ్చిన ప్రభుత్వం వల్ల అన్నీ పోయాయి గుండుసున్నా పెట్టింది. తుంపర సేద్యానికి ప్రాధాన్యం ఇచ్చాం..దీంతో అధిక దిగుబడి సాధించే అవకాశం వచ్చింది. కుప్పంలో పండని పంటే లేదు. ఈ ప్రాంతంలో సెరీ కల్చర్ రావాలి...పట్టు పరిశ్రమ కూడా రావాలన్నది నా కల. మొదటి ఎన్నికల సమయంలో కుప్పం ఎలా ఉందో ఇప్పుడు ఎలా ఉందో చూస్తే ఊర్ల గత చరిత్ర తెలుసుకుంటే పరిస్థితి తెలిసేది. గతంలో కుప్పం-వి.కోట-పలమనేరు రోడ్డు మాత్రమే ఉండేది. ఏ ఊర్లోనూ స్కూళ్లు లేవు.

**ప్రజల పేరుతో దోపిడీ చేసే పరిస్థితికి వచ్చారు :** నేను ఇక్కడికి వచ్చి గతంలో అక్రమ క్వారీలను చూపించాను..అయినా చర్యల్లేవు. ఇసుక మద్య, మైనింగ్, భూములు ఏది వీళ్ల కల్లల్లో పడ్డా అదిమటాష్. ఆవులపల్లి ప్రాజెక్టు పుంగనూరులో ఇది ఉంది. రైతులకు ఆర్ అండ్ ఆర్, భూములకు పరిహారం ఇవ్వాలి. కానీ అలా చేయకుండా రూ.2,002 కోట్లకు టెండర్ పెట్టారు. ఆవులపల్లి, నీటిగుంటపల్లి, ముదివీడుకు అనుమతులు లేవు..అనుమతులు లేకుండా పనులు చేపట్టారు. రైతులను బెదిరించి ఆ ప్రాజెక్టు కడితే రైతులు కోర్టుకు వెళ్లారు. దీంతో గ్రీన్ ట్రిబ్యునల్ వంద కోట్లు ఫైన్ వేసింది. ఒక వ్యక్తి దుర్మార్గానికి, అన్యాయానికి, అరాచకానికి ప్రజాధనం రూ.25 కోట్లు ఫైన్ గా చెల్లించారు. హంద్రీనీవా కింద రూ.5,5500 కోట్ల పనులు పెద్దిరెడ్డికి ఇచ్చారు..వీళ్లు దోపిడీ, గజ దొంగలు.. రూ.15 వందల కోట్లు పనులు చేయకుండా డబ్బులు మార్చుకున్నారు. ఎవర్నీ వదలను మీరు దోచిన డబ్బులు కక్కిస్తా. కుప్పం నియోజకవర్గంలో సాదు గ్రామంలో 35 ఎకరాల డీకేటీ భూమిని వైసీపీ నేతలు కబ్జా చేశారు. వైసీపీ మండల అధ్యక్షుడు బుల్లెట్ దండపాణి అనే వ్యక్తి నల్లగుట్ట దగ్గర 4 ఎకరాల ప్రభుత్వ భూమి కొట్టేశాడు. ఈశ్వర దేవాలయం భూముల్ని కూడా కబ్జా చేశారు. ఎంపీ నిధులతో బస్ షెల్టర్ కడితే భూమికి జాగా కావాలని దాన్ని కూడా కొట్టేశారు. చిందుబల్ల పంచాయతీలో పొలం దారిని కూడా కబ్జా చేసి షెడ్లు నిర్మించారు. ఏడోమైలులో 6.6 ఎకరాలు ఆక్రమించుకుని షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించుకున్నారు. ఏపీఐఐసీకి చెందిన 4 ఎకరాలను వైసీపీ నేతలు కబ్జా చేశారు. పోలిశెట్టిగానిపల్లెలో వైసీపీ నేతలు అక్రమ మైనింగ్ చేస్తే ప్రజలే తిరగబడ్డారు. మన నియోజకవర్గం ప్రశాతంమైంది. నేను అధికారంలో ఉన్నప్పుడు వైసీపీ నేతలకు ఇబ్బంది వచ్చిందా? కానీ ఐదేళ్లుగా కుప్పంలో రౌడీ ఇజం, కబ్జాలు పెరిగాయి. యువతను పెడదారి పట్టిస్తున్నారు. 220 కేవీ సబ్ స్టేషన్, బీసీ రెసిడెన్షియల్ స్కూల్, ఐటీఐ బిల్డింగ్స్, రాళ్లబొదుకూరులో జూనియర్ కాలేజీ, ఏపీ మోడల్ కాలేజీలు, కళ్యాణ మండపాలు లాంటి ఎన్నోరకాల అభివృద్ధి పనులు చేశాం. రాళ్ల గంగమ్మ గుడికి 5 సెంట్లు ఇస్తే దాన్ని రద్దు చేశారు. గ్రామాలు శుభ్రంగా ఉండాలని చెత్తసేకరణ షెడ్లు కూడా నిర్మించాను. రూ.2లకే 20 లీటర్ల నీళ్లు ఇస్తే వైసీపీ వచ్చాక దాన్ని నాశనం చేశారు. శాంతి పురం %--% గడ్డూరు నుండి కర్నాటక బార్డర్ దాకా డబుల్ రోడ్డు అడిగారు..వేయిస్తా. శివరామపురం నుండి కొలమడుగు వరకు కూడా డబుల్ రోడ్డు వేస్తాం. రాళ్ల పల్లి నుండి గోవింద పల్లికి కూడా డబుల్ రోడ్డు వేస్తా. ఇప్పుడు రూపొందించే ప్రణాళిక అధికారంలోకి రాగానే అమలు చేస్తాం. శాంతిపురంలోని ఖాళీ భూములను గుర్తించి వాటిల్లో పరిశ్రమలు పెట్టి పిల్లలకు ఉద్యోగాలు వచ్చేలా చేస్తాను. యువతను చూస్తే నాకు కొండంత ధైర్యం. ఈ ప్రభుత్వం వచ్చాక ఒక్క ఉద్యోగమైనా వచ్చిందా.? పరిశ్రమలు వచ్చాయా..డీఎస్సీ నిర్వహించారా? మీకు ఆవేశం, కోపం వస్తే వైసీపీ నేతలు బయటకు కూడా రాలేరు. నాడు నేను మీకు నిరుద్యోగ భృతి ఇచ్చాను..6 లక్షల ఉద్యోగాలు కూడా అందించాను..అది ఈ ప్రభుత్వమే అసెంబ్లీలో స్వయంగా ప్రకటించింది. సీఎంకు ఉద్యోగం కావాలి..మంత్రులకు ఉద్యోగం కావాలి..రాష్ట్రాన్ని దోపిడీ చేయాలి కానీ నా తమ్ముళ్లకు మాత్రం ఉద్యోగాలు రాకూడదా.? మళ్లీ అధికారంలోకి రాగానే రూ.3 వేల నిరుద్యోగ భృతితో పాటు 20 లక్షల ఉద్యోగాలు అందిస్తాం అని చంద్రబాబు అన్నారు.

**ఈ రాష్ట్రంలో బతికే హక్కు లేదా :** వైసీపీ ఎమ్మెల్యేలు ప్రజా ద్రోహులుగామారి, ప్రజలను దోచుకున్నారంటే దానికి కారణం జగన్. సాక్షి విలేకరి ఎచ్చర్లలో ఎమ్మెల్యే వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే పీఏ కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. మన కుప్పం నియోజకవర్గంలో 500మందిపై అక్రమ కేసులు పెట్టారు..ఏంటీ దౌర్భాగ్యం.? వైసీపీ వాళ్లను నేను సీఎం అయ్యాక వదిలిపెడతానా.? ఈ పరిస్థితి తెచ్చింది ఎవరు..సైకో కాదా? ఈ రాష్ట్రంలో బతికే హక్కు లేదా..ఏంటీ ఈ నియంత పోకడలు.? 14 ఏళ్లు సీఎంగా ఉన్నాను..ఎంతో మంది సీఎంలను చూశానుకానీ..ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి లేదు. మరో కొత్త చట్టాన్ని తెచ్చారు..అదే ల్యాండ్ లైటిల్ యాక్ట్. మొన్నే సర్వే చేశారు..దాని రహస్యం మీకు తెలీదు. మీ భూములు మీ పేరు మీదున్నాయో..వైసీపీ నేతల పేర్ల మీద ఉన్నాయో తెలీదు. మీ భూమిని వైసీపీ నేతలు ఈజీగా కొట్టేస్తారు. వైసీపీ నేతలకు వాటా ఇవ్వకుంటే భూముల లెక్కలు మారిపోతాయి. ఈ చట్టం చూస్తే నాకే భయం వేస్తోంది. పలానా భూమి నాది అని చెప్పుకునే అధికారం లేదు. చేసే తప్పులన్నీ చేసి పారిపోవాలని చూస్తున్నారు. మీ భూమి కూడా మీ చేతుల్లో ఉండని పరిస్థితి రాబోతోంది. ఇక్కడ స్టేడియం కూడా నిర్మిస్తా. గతంలో పనులు చేసిన వారికి బిల్లులు రాకుండా అడ్డుకోవడంతో ఇబ్బంది పడుతున్నారు..బిల్లులు మంజూరు చేస్తాం. అంగన్వాడీలకు అన్ని హామీలు ఇచ్చాడు..నాడు ముద్దులు పెట్టాడు..ఇప్పుడు పిడుగుద్దులు గుద్దుతున్నారు. వారి డిమాండ్లు న్యాయమైనవే. వారికి న్యాయం చేసింది టీడీపీనే. అంగన్వాడీలకు రూ.4 వేలు ఉన్న జీతాన్ని రూ.10,500 చేశాను. చిరుద్యోగులను వెట్టి చాకిరీ చేయించుకుని, బానిసలుగా చూడటం కాదు..వారి సమస్యలు పరిష్కరించాలి. వైసీపీ నేతలకు, కార్యకర్తలకు కూడా ఆ పార్టీలో గౌరవం లేదు. వైసీపీకి భవిష్యత్ లేదు. రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి మళ్లీ ఇంటికొకరు తయారు కావాలి. భయపడితే భవిష్యత్తు ఉండదు. నేను అంతిచ్చా..ఇంతిచ్చా అంటున్నాడు. స్కాలర్ షిప్ నేను నేరుగా కాలేజీలకు ఇచ్చాను..ఇప్పుడు అకౌంట్లో వేసి ప్రకటనలు ఇచ్చుకుంటున్నాడు. వైసీపీ పోవాలి..రాష్ట్రం బాగుపడాలని చంద్రబాబు అన్నారు.

# ఏపీ సర్కార్‌పై కేంద్రమంత్రి ప్రశంసలు







**విజయవాడ,కలంకౌంటర్ :** నగరంలోని పాత ప్రభుత్వాసుపత్రిలో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్సుఖ్ మాండవియా శుక్రవారం పర్యటించారు. ఓల్డ్ జీజీహెచ్‌లో రూ.25 కోట్లతో నిర్మించనున్న క్రిటికల్ కేర్ బ్లాక్, బీఎస్ఎల్-3 ల్యాబ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కొత్తగా 1.25 కోట్లతో నిర్మించిన ఐపీహెచ్ఎల్ ల్యాబ్స్‌ను కేంద్రమంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని, ఎంపీ సత్యవతి, ఎమ్మెల్యే మల్లాది విష్ణు, వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ సీఎస్ కృష్ణబాబు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మన్సుఖ్ మాండవియా మాట్లాడుతూ, ఏపీలో వైద్య ఆరోగ్య శాఖ పనితీరు చాలా బాగుందని ప్రశంసించారు. ఆరోగ్య రంగంలో ఏపీకి పూర్తి స్థాయిలో సహకరిస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర సహకారంతోనే ప్రజలకు మరింత మేలు జరుగుతుందన్నారు. ఏపీ ప్రభుత్వం హెల్త్ సెక్టార్‌పై ప్రత్యేక దృష్టి సారించడం అభినందనీయమన్నారు. సీఎం జగన్‌కి, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజనికి కేందమంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. “ప్రజల ఆరోగ్యంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుంది. ప్రధాని మోదీ హెల్త్ సెక్టార్‌పై ప్రత్యేక దృష్టి సారించారు. దేశవ్యాప్తంగా 1.70 లక్షల ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను నిర్మించాం. గత తొమ్మిదేళ్లలో 350 కి పైగా కొత్త మెడికల్ కళాశాలలనుప్రదాని మోదీ నిర్మించారు. గ్రామీణ స్థాయిలో హెల్త్ వెల్ నెస్ సెంటర్లని జిల్లా ఆసుపత్రులు, ఎయిమ్స్ లాంటి సంస్థలతో అనుసంధానం చేశాం. గ్రామీణ ప్రాంతవాసులకు స్పెషలిస్ట్ సేవలు టెలీ కన్సల్టేషన్ ద్వారా ఉచితంగా అందిస్తున్నాం. ప్రతీ రోజూ 4 లక్షల వరకు టెలీ కన్సల్టేషన్ సేవలు అందిస్తున్నాం. ఆయుష్మాన్ భారత్ ద్వారా 5 లక్షల వరకు ఉచితంగా చికిత్స అందిస్తున్నాం” అని కేంద్రమంత్రి పేర్కొన్నారు.

# చెన్నకేశవ స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవకి



మార్కాపురంలో ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ పెనుగొండ కేశవరావు దేవకి వెంకటేశ్వర్లు కి సాదర స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వెంకటేశ్వర్లకు తీర్థప్రసాదాలు, స్వామివారి శేష వస్త్రాన్ని, వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆశీస్సులు రాబోవు నూతన సంవత్సరంలో అందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఆలయ చైర్మన్ కేశవ ఆధ్వర్యంలో మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు సహాయ సహకారంతో 10 కోట్ల రూపాయలతో ఆలయాభివృద్ధి పనులు ఎంతో వేగంగా వైభవంగా జరుగుతున్నాయనిఅన్నారు. కేశవ ఆధ్వర్యంలో జరగటం ఆయన అదృష్టం అని అన్నారు. 2024వ సంవత్సరంలో అభివృద్ధి పనులు పూర్తి అవుతాయని, అప్పుడు ఆలయం ఇంకా సుందరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి సత్ర సముదాయాల కార్యదర్శి జనార్ధన్ పాల్గొన్నారు.

**-రవికుమార్,9346935672**





## శ్రీ లక్ష్మీ నృసింహ సోమయాజి వైశ్య సమాజము

(రిజిష్టర్ నెం. 18/2004) మచిలీపట్నం

### సర్వసభ్య సమావేశపు నోటీసు

మన సమాజ సర్వ సభ్య సమావేశము **ది. 21-01-2024 ఆదివారం** ఉదయం గం॥ 10-00లకు మచిలీపట్నం, గొడుగుపేట, కొరిసెంటరులోని శ్రీమతి కొల్లిపర లక్ష్మీ నరసమ్మ రావుబహుద్దర్ గంగాధర బాబూరావు ఆర్యవైశ్య కళ్యాణ మందిరం లో ఈ క్రింది అంశములు చర్చించి తీర్మానించుటకు గాను ఏర్పాటు చేయడమైనది. కావున సభ్యులు అందరు పాల్గొని **ది. 03-12-2023** సమావేశము కోరము లేక వాయిదా పడిన అంశములు ఈ క్రింద పొందుపరచినందున సభ్యులందరూ శ్రద్ధ వహించి విరివిగా పాల్గొని జయప్రదము చేయ కోరుచున్నాను.

### చర్చించనీయ అంశములు

1. ఉపాధ్యక్షులు ప్రస్తుతము వున్న రెండు నుండి మూడునకు పెంచుట గురించి..
2. కార్యదర్శి ప్రస్తుతము వున్న ఒకటి నుండి రెండుకు పెంచుట గురించి.
3. సహాయ కార్యదర్శులు ప్రస్తుతము వున్న రెండు నుండి మూడుకు పెంచుట గురించి.
4. కార్యవర్గ సభ్యుల సంఖ్యను 72కు పెంచుట విషయముపై చర్చించుట గురించి.
5. అధ్యక్ష ఎన్నికకు మన నియమావళిలో “5సి”లో నిబంధనల మార్పు విషయం గురించి. అధ్యక్ష ఎన్నికకు సంబంధించి బైలాలో పొందు పరిచిన “5సి” నిబంధనలోని 6 సంవత్సరములు కార్యవర్గ సభ్యునిగాను, ఒకసారి పాలక వర్గములో చేయవలెనని నిబంధనను మార్చి 6 సంవత్సరములు కార్యవర్గ సభ్యునిగా చేసినా చాలునని, ఒకసారి పాలకవర్గములో చేయవలసిన నిబంధనను తొలగించి అధ్యక్షునిగా పోటీ చేయుటకు అవకాశము కల్పించవలెనని సభ్యులు ఏకగ్రీవముగా ఆమోదించటమైనది.
6. నూతన కమిటీకి ఎన్నికలు జరిగిన పిదప అధ్యక్షునికి, పాలక వర్గమునకు, సలహాలకు, మార్గదర్శులుగా ఉండే వ్యక్తిని అన్వేషించి గౌరవ అధ్యక్షునిగా తీసుకొనవలెనని శ్రీ పల్లపోతు సుబ్రహ్మణ్యంగారి సూచనను సభ్యులు ఏకగ్రీవముగా ఆమోదించటమైనది.
7. అధ్యక్ష, కార్యదర్శులు ప్రవేశపెట్టు ఇతర విషయములు.

మచిలీపట్నం
26-12-2023

**గుడివాడ మోహన్ ప్రసాద్**
ప్రధాన కార్యదర్శి

అల్పాహారము : ఉదయం గం.9.00లకు


Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com